


అధ్యక్షులు
థామస్ ఎస్. మాన్‌సన్ చేత

# క్రిస్ట్‌మస్ ఆత్మను తిరిగి కనుగొనుట

సంవత్సరాల క్రితం యౌవన ఎల్డరుగా, నేను సాల్ట్‌లేక్ సిటీలోని హాస్పిటల్‌లో రోగులైన పిల్లలకు దీవెనలనిచ్చుటకు ఇతరులతో పాటు పిలవబడ్డాను. ప్రవేశించిన తరువాత, మేము ఒక క్రిస్ట్‌మస్ చెట్టును దానితోపాటు ప్రకాశవంతమైన, స్నేహపూర్వకమైన లైట్లను గమనించాము మరియు దాని చాపబడిన కొమ్మల క్రింద జాగ్రత్తగా చుట్టబడిన ప్యాకేజీలను చూసాము. తరువాత మేము వసారాల గుండా వెళ్ళాము, అక్కడ చిన్న బాల బాలికలు—కొందరు చెయ్యి లేక కాలుకు ప్లాస్టరు కట్టుతో, మిగిలిన వారు బహుశా వెంటనే బాగుపడని అనారోగ్యాలతో ఉండి—చిరునవ్వుగల ముఖాలతో మమ్మల్ని పలుకరించారు.

మిక్కిలి అనారోగ్యంతో ఉన్న చిన్న బాలుడు నన్ను పిలిచాడు, "మీ పేరు ఏమిటి?"

అతనికి నా పేరు చెప్పాను, మరియు "మీరు నాకొక దీవెన ఇస్తారా?" అని అతడు అడిగాడు.

ఆ దీవెన ఇవ్వబడింది, మరియు అతని మంచము వదలి మేము వెళ్ళుచుండగా, అతడు "చాలా ధన్యవాదములు" అన్నాడు.

మేము కొన్ని అడుగులు వేసాము, మరియు తరువాత అతడు "ఓహ్, సహోదరుడు మాన్‌సన్, మీకు మేరీ క్రిస్ట్‌మస్," అని పిలుచుట నేను విన్నాను. అప్పుడు అతని ముఖముపై గొప్ప చిరునవ్వు మెరిసింది.

ఆ బాలుడు క్రిస్ట్‌మస్ యొక్క ఆత్మను కలిగియున్నాడు. ఈ ప్రత్యేక సమయంలో మాత్రమే కాదు కానీ సంవత్సరమంతా కూడ—మన హృదయాలు మరియు జీవితాలలో మనమందరము క్రిస్ట్‌మస్ యొక్క ఆత్మను కలిగియుండాలని నేనాశిస్తున్నాను.

మనము క్రిస్ట్‌మస్ యొక్క ఆత్మను కలిగియున్నప్పుడు, ఈ సంవత్సర కాలమందు మనము ఎవరిజననమును జ్ఞాపకార్ధముగా చేసుకుంటామో ఆయనను మనము గుర్తుంచుకుంటాము : "దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు; ఈయన ప్రభువైన క్రీస్తు" (లూకా 2:11).

మన కాలములో క్రిస్ట్‌మస్ సమయమును జ్ఞాపకార్ధముగా చేసుకొనుటలో బహుమతులను ఇచ్చుట విస్తారమైన పాత్రను వహిస్తున్నాయి. సంవత్సరములో ఈ ప్రశస్తమైన కాలమందు ఆయనకు లేక ఇతరులకు నేను ఏఏ బహుమతులను ఇవ్వాలని ప్రభువు కోరతారు, అని అడుగుట ద్వారా మనము ప్రయోజనము పొందుతామా అని నేను ఆశ్చర్యపడుచున్నాను.

ఆయనకు మరియు ఆయన కుమారునికి విధేయతను బహుమతిగా ఇవ్వాలని మన పరలోక తండ్రి మనలో ప్రతిఒక్కరిని కోరతారని నేను సూచించనా. మోర్మన్ యొక్క గ్రంథములో ఆయన ప్రశస్తమైన కుమారుడు సూచించినట్లుగా, మనకై మనమిచ్చుటకు మరియు స్వార్ధముగా లేక అత్యాశపరులుగా లేక గొడవపడువారిగా ఉండకుండా ఉండాలని ఆయన మనల్ని అడుగుతారని కూడ నేను భావిస్తున్నాను:

"ఏలయనగా నిశ్చయముగా, నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను. వివాదము యొక్క ఆత్మను కలిగిన వాడు నా సంబంధి కాడు. కానీ వివాదము యొక్క తండ్రి అయిన అపవాది

యొక్క సంబంధియై యున్నాడు. . . . మరియు ఒకనితో మరొకడు కోపముతో పోరాడుటకు మనుష్యుల యొక్క హృదయములను అతడు పురిగొల్పును.

"ఇదిగో, ఒకనికి వ్యతిరేకముగా మరొకడు కోపముతో మనుష్యుల యొక్క హృదయములను పురిగొల్పుట నా సిద్ధాంతము కాదు, కానీ అట్టి క్రియలు ఆపి వేయవలెననునదే నా సిద్ధాంతమైయున్నది" (3 నీఫై 11:29–30).

సంపూర్ణ కాలముల ఈ అద్భుతమైన యుగమందు, ప్రేమించుటకు మరియు మనల్ని మనమిచ్చువేయు అవకాశములు వాస్తవానికి అపరిమితమైనవి, కాని అవి పాడవటానికి ఆస్కారమున్నవి కూడ. నేడు సంతోషపరచవలసిన హృదయాలు, చెప్పుటకు దయగల మాటలు, చేయుటకు క్రియలు, మరియు రక్షించబడుటకు ఆత్మలున్నాయి.

క్రిస్టమస్ ఆత్మనందు సునిశిత జ్ఞానంగల ఒకరు వ్రాసారు:

*నేను క్రిస్టమస్ ఆత్మను—*
*పాలిపోయిన ముఖముగల పిల్లలు సంతోషముగల*
*ఆశ్చర్యంతో వారి కన్నులు పెద్దవిగా తెరచనట్లుచేస్తూ,*
*నేను పేద గృహములో ప్రవేశించాను.*
*లోభి యొక్క బిగబట్టిన చేతిని విశ్రమింప చేయునట్లు నేను*
*చేసాను, తద్వారా అతని ఆత్మలో*
*ప్రకాశవంతమైన స్థానమును చిత్రించాను.*
*పెద్దవారు తమ యౌవనమును పునరుద్ధరించుటకు మరియు*
*పాత సంతోష విధానములో నవ్వునట్లు నేను చేసాను.*
*నేను బాల్య హృదయములో ప్రేమ జీవించునట్లు,*
*ఇంద్రజాలము యొక్క అల్లిన స్వప్నములతో నిద్రను*
*ప్రకాశవంతం చేసాను.*
*ప్రపంచములోని మంచితనమునకు ఆశ్చర్యపడు*
*హృదయాలను విడిచిపెట్టి, నింపబడిన బుట్టలతో*
*ఆసక్తిగల పాదములు చీకటి మెట్ల దారిని*
*అధిరోహించునట్లు నేను చేసాను.*
*తప్పిపోయిన వాడు తన అడవి, వ్యర్ధమైన విధానములో*
*ఒక క్షణము నిదానించునట్లు చేసి, ఆతృతగల ప్రేమ*
*కొంత చిన్న చిహ్నమును పంపునట్లు చేసాను, అది*
*సంతోషముగల కన్నీళ్ళను విడుదల చేయును—*
*ఆ కన్నీళ్ళు విచారము యొక్క కఠినమైన రేఖలను*
*కడిగివేయును.*
*ఏమైె ఉండగల మచ్చగల మగతనమును గుర్తు చేస్తూ,*
*రాగల మంచిరోజులను ముందుకు సూచిస్తూ చీకటిగల*
*జైలు సెల్‌లను నేను ప్రవేశించాను.*
*నిశ్శబ్దమైన, నొప్పిగల మరియు మాట్లాడుటకు చాలా*
*బలహీనముగా ఉండి, మౌనముగా అనర్గళమైన*
*కృతజ్ఞతతో వణకు పెదవులుగల గృహములోనికి నేను*
*నెమ్మదిగా వచ్చాను.*
*వేల విధాలుగా, నేను అలసిపోయిన ప్రపంచము దేవుని*
*ముఖమును చూచునట్లు, మరియు ఒక స్వల్ప*
*క్షణము చిన్నవి మరియు దౌర్భాగ్యమైన విషయాలను*
*మరచిపోవునట్లు చేసాను.*
*నేను క్రిస్టమస్ ఆత్మను.*[1]

మనలో ప్రతిఒక్కరు క్రొత్తగా క్రిస్టమస్ ఆత్మను— క్రీస్తు యొక్క ఆత్మను కనుగొందుముగాక.

**వివరణలు**

1. E. C. Baird, "Christmas Spirit," in James S. Hewitt, ed., *Illustrations Unlimited* (1988), 81.

---

### ఈ సందేశమును బోధించుట

కుటుంబముతో అధ్యక్షులు మాన్‌సన్ సందేశమును మీరు పంచుకొన్నప్పుడు, ఈ సమయమందు ఆయనకు లేక ఇతరులకు ఏ బహుమతులివ్వాలని ప్రభువు మనల్ని కోరుచున్నారని ఆయన అడిగిన ప్రశ్నను నొక్కి చెప్పుటకు ఆలోచించుము. ఎలా "క్రొత్తగా క్రిస్టమస్ ఆత్మను— క్రీస్తు యొక్క ఆత్మను" కనుగొనాలో వారి ఆలోచనలు మరియు అభిప్రాయములు వ్రాయుటకు (లేక, చిన్న పిల్లలకు, ఒక చిత్రమును గీయుటకు) కుటుంబ సభ్యులను ప్రోత్సహించుము.

## యువత

# పరిపూర్ణమైన క్రిస్టమస్ సాయంత్రము

**జెరీ ఎస్. జేకబ్స్ చేత**

నేను ఎదుగుచుండగా, ప్రతి సంవత్సరము యొక్క ముఖ్యాంశాలలో ఒకటి, క్రిస్టమస్ సాయంత్రము. నా కుటుంబము మరియు నేను పిజ్జా తయారు చేస్తాము, పాటలు పాడటానికి వెళ్ళేవారము, మరియు తరువాత క్రిస్టమస్ ఆధ్యాత్మికత కోసం సమకూడతాము. కదులుతున్న నాలుగు భాగముల ఏకస్వరముతో కీర్తనలను మేము పాడాము మరియు మా వింతైన కలగలుపు సంగీత సాధానములపై పాటలను పెల్చాము. నాన్న ఎల్లప్పుడు క్రిస్టమస్ ఆలోచనతో సాయంత్రమును ముగిస్తారు అది మాకు సంతోషకరమైన కన్నీళ్ళతో విడిచేది. క్రిస్టమస్ సాయంత్రము కంటె జీవితము మెరుగుకాలేదు.

నేను కాస్త పెద్దవాడనైనప్పుడు, మా అమ్మ పొరుగున ఉన్న చిన్న కెల్లీను, శ్రద్ధ తీసుకోసాగింది. తన తల్లి, పాటీ పని చేయుచుండగా స్కూలు తరువాత ప్రతీరోజు కెల్లీ మా యింటికి

వచ్చేది. కెల్లీ బిగ్గరగా మరియు అవసరతగల పప్పీలాగా నన్ను అనుసరించేది. పాటీ తన కూతురుని తీసుకొని మా యింటిని మరియు కుటుంబాన్ని శాంతితో వదిలినప్పుడు అది ఎల్లప్పుడు ఉపశమనముగా ఉండేది.

ఒక డిశంబరు, పాటీ మరియు కెల్లీని క్రిస్టమస్ సాయంత్రము కోసం మాతో కలిసియుండుటకు అమ్మ ఆహ్వానించినప్పుడు నేను భయపడ్డాను. నా క్రిస్టమస్ సాయంత్రము. అమ్మ చిరునవ్వు నవ్వింది మరియు, "అది దేనిని మార్చదు," అని అభయమిచ్చింది. కానీ నాకు సరిగా తెలుసు. వాళ్ళు మా పిజ్జా అంతా తినేస్తారు. కెల్లీ మేము పాడటాన్ని ఎగతాళి చేస్తుంది. క్రిస్టమస్ సాయంత్రము ఎప్పటికీ దారుణమైనదిగా ఉంటుందని నేను అనుకున్నాను.

సాయంత్రము వచ్చినప్పుడు, పాటీ మరియు కెల్లీ మాతో చేరారు, మేము మాట్లాడుకున్నాము, నవ్వుకున్నాము మరియు పాటలు పాడాము. మా అమ్మ సరిగా చెప్పింది. అది పరిపూర్ణముగా ఉన్నది. అర్ధరాత్రి వారు మాకు ధన్యవాదములు తెలిపారు మరియు అయిష్టంగా వెళ్లారు. నేను నిండిన హృదయంతో పడకకు వెళ్ళాను. పంచబడినప్పుడు క్రిస్టమస్ యొక్క ప్రశస్తమైన బహుమతులు తగ్గించబడవని నేను కనుగొన్నాను. బదులుగా మనము వాటిని ఇచ్చివేసినప్పుడు వృద్ధి చెందుతాయి.

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11. Translation of *First Presidency Message, యొక్క అనువాదము, December 2012.* Telugu. 10372 421

# దర్శించి బోధించు సందేశము, రక్షణ కార్యము

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

ఈ సందేశమును అధ్యయనము చేయుము, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించుము. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము.

దర్శించి బోధన ఒకరినొకరికి కావలికాయుటకు, బలపరచుటకు, మరియు బోధించుటకు స్త్రీలకు అవకాశమునిచ్చును. దర్శించి బోధన ద్వారా, సహోదరీలు రక్షకుని తరపున పరిచర్య చేస్తారు మరియు నిత్య జీవపు దీవెనల కోసం స్త్రీలు సిద్ధపరచుటకు సహాయపడతారు.

"ప్రభువు తన ప్రకటనలందు చెప్పినట్లుగా, మనము 'హెచ్చరించుటకు, వివరించుటకు, బుద్ధి చెప్పుటకు, మరియు (ఇతరులు) క్రీస్తునొద్దకు వచ్చుటకు ఆహ్వానించాలి" (సి మరియు ని 20:59), అని అధ్యక్షులు స్పెన్సర్ డబ్ల్యు. కింబల్ (1895–1985) అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు, "మీ సాక్ష్యము అద్భుతమైన మాధ్యమం."[1]

దర్శించి బోధకులుగా మనము సువార్త సత్యములను గూర్చి మన జ్ఞానమును వృద్ధి చేసినప్పుడు మన సాక్ష్యములు బలపడును మరియు బాప్తీస్మము పొంది నిర్ధారించబడుటకు సిద్ధపడు సహోదరీలను బలపరచును. క్రొత్త సభ్యులు సువార్తలో నడిపించుటకు మనము సహాయపడతాము. మన దర్శనాలు మరియు ప్రేమ "తప్పిపోయిన వారిని తిరిగి పొందుటకు (మరియు) సువార్తలో చల్లబడిన వారి హృదయాలను వేడిగా చేయుటకు"[2] సహాయపడును. మరియు దేవాలయ హాజరు ద్వారా క్రీస్తునొద్దకు వచ్చుటకు సహోదరీలను మనము ప్రోత్సహిస్తాము.

దర్శించు బోధకులతో అధ్యక్షులు కింబల్ అన్నారు, "మీరు ఆత్మలను రక్షిస్తారు," మరియు నేడు సంఘములోని శ్రేష్టమైన చురుకైన జనులలో అనేకమంది ఈరోజు చురుకుగా ఉన్నారు ఎందుకనగా మీరు వారి ఇండ్లకు వెళ్ళారు మరియు వారికి క్రొత్త ధృక్పథమును, క్రొత్త దృష్టిని ఇచ్చారు. మీరు తెరను పక్కకు లాగారు. మీరు వారి పరిధులను పొడిగించారు. . . .

"మీరు చూడండి, మీరు ఈ సహోదరీలను రక్షించటమే కాదు కానీ బహుశా వారి భర్తలు మరియు గృహాలను కూడ రక్షిస్తున్నారు."[3]

### *లేఖనముల నుండి*

సిద్ధాంతము మరియు నిబంధనలు 20:59; 84:106; 138:56

### *మన చరిత్ర నుండి*

ప్రవక్త జోసఫ్ స్మిత్ ఉపశమన సమాజమును ఏర్పాటు చేసినప్పుడు, స్త్రీలు పేదవారిని అవసరాలను చూచుటకు మాత్రమే కాదు కాని ఆత్మలను రక్షించుట కూడ అని ఆయన అన్నారు. సంఘములోని స్త్రీలు పరలోక తండ్రి యొక్క రక్షణ ప్రణాళికలో ఆవశ్యకమైన పాత్రలను వహిస్తారని కూడ ఆయన బోధించారు.[4] ప్రవక్త జోసఫ్ స్మిత్ చేత బోధింపబడిన సూత్రములచేత నడిపించబడి, ఉపశమన సమాజములో సహోదరీలుగా మనము స్త్రీలు మరియు వారి కుటుంబాలు దేవుని యొక్క గొప్ప దీవెనల కొరకు సిద్ధపరచుటకు కలిసి పనిచేయగలము.

"ఒకరినొకరిపై మనము కనికరము కలిగియుందుము గాక," అధ్యక్షులు బ్రిగమ్ యంగ్ (1801–77) అన్నారు, "మరియు బలమైన (వారు) బలహీనమైన వారిని బలము పొందునట్లు మృదువుగా పోషిద్దాం, మరియు చూచువారు తమకై తాము మార్గము చూచు వరకు అంధులను నడిపిద్దాము."[5]

**వివరణలు**

1. *నా రాజ్యములోని కుమార్తెలు లో*, స్పెన్సర్ డబ్ల్యు. కింబల్ : *ఉపశమన సమాజము యొక్క చరిత్ర మరియు కార్యము* (2011), 116.
2. *నా రాజ్యములోని కుమార్తెలు లో*, ఎలైజా ఆర్. స్నో 83.
3. *నా రాజ్యములోని కుమార్తెలు లో*, 117, స్పెన్సర్ డబ్ల్యు. కింబల్.
4. *నా రాజ్యములోని కుమార్తెలు లో*, 171–72, జోసఫ్ స్మిత్ చూడుము.
5. *నా రాజ్యములోని కుమార్తెలు లో*, 107 బ్రిగమ్ యంగ్.

## *నేనేమి చేయగలను?*

1. నిత్య జీవపు దీవెనల కొరకు ఉపశమన సమాజము నన్ను ఎలా సిద్ధపరచును?
2. నేను కావలికాయు వారి యొక్క విశ్వాసము వృద్ధి చెందుటకు నేనేమి చేయగలను?

అదనపు సమాచారము కొరకు, www.reliefsociety.lds.org వెళ్ళుము.

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. యు ఎస్ ఎ నందు ముద్రించబడినది.
ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11. Translation of *Visiting Teaching Message యొక్క అనువాదము, December 2012 యొక్క అనువాదము.* Telugu. 10372 421